



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 21 ఏప్రిల్ 2025 పేజీలు 8


## అన్నదాతలకు అధైర్యం వద్దు..

**- తడిసిన ప్రతి గింజను కొంటాం..**
**- ఎమ్మెల్యే తూడీ మేఘారెడ్డి...**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ఎక్కడైనా వరి ధాన్యం తడిసిన అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొంటామని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పెద్దమందడి, ఖిల్లా ఘణపురం మండలాల్లోని పలు గ్రామాలలో అకాల వర్షానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో స్పందించిన ఆయన ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని చివరి గింజ వరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని అన్నదాతలకు భరోసా కల్పించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రోగుల వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి వారికి వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి ఆస్పత్రికి కావల్సిన అన్ని సదుపాయాలు గురించి సంబంధిత డాక్టర్స్ తో మాట్లాడుతూ ఆస్పత్రి కి వచ్చే పేషంట్ల పట్ల నిర్లక్షం వహించకుండా సరైన వైద్యం అందించాలని డాక్టర్స్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షులు రవికుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గణేష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ కట్ట సురేష్ గుప్తా, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తా

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** జగ్జీవన్ రామ్ నగర్ కాలనీ లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆదివారం పట్టణం లోని జగ్జీవన్ రామ్ నగర్ కాలనీ లో ఎమ్మెల్యే ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా మైదానం వెనుక భాగం లో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు . పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ స్థలాన్ని ఎందుకు ఉపయోగించుకోవడం లేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. వెంటనే ఈ భూమిని చదును చేసి జిల్లా క్రీడా మైదానానికి కేటాయించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించారు. క్రీడా మైదానానికి కేటాయించిన ఈ భూమిలో క్రీడాకారులకు రూమ్ లు నిర్మిద్దామని ఆయన చెప్పారు. ఈ భూమి చదును చేసిన వెంటనే అందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రణాళికలు సిద్ధం చేసి పంపిస్తానని ఆయన



చెప్పారు. అనంతరం జగ్జీవన్ రామ్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే స్వయంగా ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో అత్యవసరమైన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు , అలాగే కాలనీ లో ఉన్న కమ్యూనిటీ హాల్ పై భాగంలో కాలనీలో ఉన్న విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించు కొనుటకు షెడ్ నిర్మాణానికి ఎస్టిమేట్స్ తయారు చేయాలని కమీషనర్ ను ఆయన ఆదేశించారు. ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు గౌరవం కాపాడుకోవాలి

**- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**




**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** జర్నలిస్టులు క్రమశిక్షణతో ఉంటూ తగ్గిన గౌరవాన్ని కాపాడుకోవాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ మండలం సోమశిలలో జరిగే **TUWJ(IJU)** రాష్ట్ర కౌన్సిల్ సమవేశానికి వెళ్తుండగా నాగర్‌కర్నూల్ జిల్లా సంఘం నాయకులు ఆహ్వానం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్మారు. త్వరలో జర్మలిస్టులకు ఇండ్లు,ఇండ్లస్థలాలు, అక్రిడేషన్లు మంజూరుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మారిన కాలానుగుణంగా జర్నలిస్టులు వృత్తిపరమైన శిక్షణలో మెళకువలతో పాటుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై శిక్షణ ఇస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం జాతీయ నాయకులు దేవులపల్లి అమర్, జిల్లా నాయకులు విజయకుమార్, సుదర్శన్ రెడ్డి, మోహన్, వెంకటస్వామి,యాదగిరి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.
### మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ సమీపంలో నివాసం ఉంటున్న వేణుగోపాలచారి మృతి చెందాడు. మృతి విషయం తెలుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 3వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని ఆదివారం కుటుంబ సభ్యులకు అందించారు, మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, గోపినాయక్, పులిజాల చంద్రకాంత్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## సిఐటియు పోరాటాల ఫలితంగా అద్దె బస్సుల డ్రైవర్ల పెరిగిన వేతనాలు.
### హయ్యర్ అద్దె బస్సుల సమ్మె విజయవంతం.
### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో గత నాలుగు రోజులుగా హయ్యర్ అద్దె బస్సులు నడుపుతున్న ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు వేతనాలు పెంచాలని హయ్యర్ అద్దె బస్సు డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరిగింది అదే బస్సు యజమాన్యం దిగివచ్చి చర్చల ద్వారా వారి యొక్క సమస్యలు పరిష్కరించారు. డ్రైవర్ కు మూడు వేల వేతనాలు గతానికంటే ఎక్కువ ఇవ్వాలని యజమానులు నిర్ణయించారు. జీతాలు పెరిగిన సందర్భంగా డ్రైవర్లు సమ్మె విరమణ చేసి ప్రవేట్ ఆపరేటర్లు విధులు చేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప బస్సు డ్రైవర్స్ యూనియన్ తాలూకా అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి అనీలు, నాగరాజు, బాలయ్య, చంద్రయ్య, శేఖర్, లు మాట్లాడుతూ సిఐటియు కార్మిక సంఘం అండగా ఉండటంతోనే మాకు వేతనాలు పెరిగాయని వారు హర్ష వ్యక్తం చేశారు. అద్దె బస్సుల డ్రైవర్ల సమ్మె చేయడం వలన ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది లో కలుగుతుండటంతో స్థానిక డిఎం జోక్యం చేసుకొని అద్దె బస్సు యజమాన్యని పిలిచి చర్చలు జరిపినందుకు మా వేతనాలు పెరిగినందున వారికి కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పిడుగు పాటుకు కాడెద్దులు మృతి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని చిప్పదొడ్డి గ్రామానికి చెందిన మేడి కుంద రామన్ గౌడు వ్యవసాయ పొలంలో ఆదివారం సాయంత్రం ఉరుము, మెరుపులతో రెండు కాడెద్దులు మృతి చెందాయి. సాయంత్రం తన పొలానికి వెళ్లి చూడగా రెండు ఎద్దులు విగత జీవులుగా పడి ఉన్నాయి. దీంతో చనిపోయిన ఎద్దులను చూసి రైతు రామన్ గౌడు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎద్దులు విలువ సుమారు ఒక లక్ష నలభై వేలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

## మాజీ మాలి పటేల్ రాఘవేంద్రరావు మృతి



**మల్దకల్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన మాజీ మాలి పటేల్ రాఘవేంద్రరావు(93) అనారోగ్యంతో ఆదివారం మరణించారు. గతంలో ఆయన మల్దకల్ మాలి పటేల్ గా పనిచేశారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. రాఘవేంద్రరావు మృతి పట్ల దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, పట్వారీ అరవిందరావు, దీరేంద్ర దాస్, మధుసూదనా చారి, రమేష్ చంద్రశేఖర రావు తదితరులు ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.కాగా సోమవారం అంత్యక్రియలు జరుగుతాయని వారు తెలిపారు.

# దశాబ్దాల కాలం నాటి విద్యుత్ సమస్యకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో శాశ్వత పరిష్కారము.



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం వార్డు నెంబర్ 12 నందు ఎన్నో ఏళ్లుగా 33/11 కెవి విద్యుత్ లైను దాదాపు 30 ఇండ్ల పై అడ్డంగా ఉన్నది అట్టి విద్యుత్ లైన్ తో ఎన్నోసార్లు ప్రమాదాలు జరిగాయి కాలనీ ప్రజలు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించారు ఈదురు గాలులు విచడంతో 11 కెవి విద్యుత్తు తీగ తెగిపడటంతో అటుగా వెళుతున్న ఒక యువకుడు తృటిలో ప్రాణాలను కాపాడుకోవడం జరిగింది అదేవిధంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నూతన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికుడు షాక్ కు గురి కావడం జరిగింది వేసవికాల సమయంలో కాలనీవాసుల దాహార్తి తీర్చడానికి వచ్చిన వాటర్ ట్యాంకర్ చిన్న రోడ్డు కావడం తో మలుపులో ట్యాంకర్ బోల్తా పడి పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ పై పడటంతో విద్యుత్ స్తంభం విరిగి ట్రాక్టర్ పై పడింది ఆ సమయంలో విద్యుత్తు లేకపోవడంతో డ్రైవర్ మరియు చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు ఇలా చెప్పుకుంటూ పోతే దశాబ్దాల తరబడి ఎన్నో రకాల విద్యుత్ సమస్యలు వార్డు కు సరఫరా అయే ప్రధాన లైన్ కావడంతో రెగ్యులర్ గా జంపర్ పోయి తీగలు గాలిలో వేలాడుతూ ఉండేవి ప్రమాదకరమైన 33/11 కేవీ విద్యుత్ లైన్ ఇండ్లపై అడ్డంగా ఉండడంతో కాలనీ ప్రజలు నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించే వాళ్ళము విద్యుత్ తీగలు కిందకు వాలి ఉండేవి మిద్దెపై ఎక్కడానికి నిత్యం భయపడే వాళ్ళము కొన్ని ఇండ్లకు కాంపౌండ్ వాల్ లోపల విద్యుత్ స్తంభాలు ఉండటం ద్వారా విద్యుత్ షాక్ వచ్చేది ఆ ఇంటి వారు వర్షం పడితే పక్క ఇళ్లలో తల దాచుకునే వారు ఇలాంటి సమస్యలతో నిత్యం 30 కుటుంబాల ప్రజలు నరకయాతన అనుభవించేవారు ఇలాంటి సమస్యను గతంలో ఉన్న మాజీ శాసనసభ్యులకు మంత్రులకు ఎంపీలకు విద్యుత్ అధికారులకు ఇతర ప్రజాప్రతినిధులకు ఈ యొక్క సమస్యను విన్నవించిన ఎవరు కూడా పెడచెవిన పెట్టలేదు వనపర్తి మున్సిపాలిటీలో రాజనగరం విలీనం అయినప్పటికీని కనీసం మున్సిపల్ బడ్జెట్ ద్వారా అయినా సమస్యకు పరిష్కరించాల్సి ఉండే కానీ రాజనగరం ప్రజలపై చిన్న చూపుతో విలీన గ్రామమైన రాజనగరం 12వ వార్డులో ఉన్న అతిపెద్ద సమస్యకు పరిష్కారం చూపలేకపోయారు ఎన్నికల సమయంలో రాజనగరం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు విద్యుత్ లైన్ మార్పుతో శాశ్వత పరిష్కారం చూపించి కాలనీ ప్రజలకు దేవుడయ్యారు సమస్య పరిష్కారం తో వార్డు ప్రజలు కాలనీవాసులు యువకులు గ్రామ పెద్దలు ఇతర పార్టీల నాయకులు మహిళలు ప్రతి ఒక్కరూ విద్యుత్ లైన్ మార్పు పట్ల ఎమ్మెల్యే గారు చూపిన ప్రత్యేక చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కాలనీలోని 10 ఫీట్ల రోడ్డు నందు విద్యుత్తు స్తంభాల ఏర్పాటు విషయమై కాలనీ ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి స్పందిస్తూ వార్డు నందు ఉన్న ప్రధాన దారి 25 ఫీట్ల రోడ్డు మీదుగా విద్యుత్ లైను తీసుకువెళ్లాలి అని చేసిన కాలనీవాసుల విజ్ఞప్తిని ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందిస్తూ ఎలక్ట్రిసిటీ డివిజనల్ ఇంజనీర్ గారికి లిఖిత పూర్వకంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇట్టి విషయమై విద్యుత్ శాఖ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ ప్రజలకు భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లక్ష్యంగా పనిచేస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క పనులను త్వరగా పూర్తి చేయాలనీ అందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే గారికి అభిధనందన సభ ఏర్పాటు చేసి కాలనీకి మేఘా రెడ్డి పేరు నామకరణం చేస్తామని కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాజానగరం రాజేష్, గుద్దేటి బాలస్వామి, మద్దెల కర్ణాకర్, మళ్ళిపెద్ది నాగరాజు, మంద యాదగిరి, ఆంజనేయులు మంద వెంకటమ్మ, గుద్దేటి ఆశన్న, శ్రీనివాసులు, మంద ఈదన్న కాలనీ వాసులు వార్డు ప్రజలు మల్లి పెద్ది హేమావర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయలేని కాంగ్రెస్ గద్దెదిగాలి....

**- కె.సి.ఆర్ రైతును రాజును చేస్తే రేవంత్ రెడ్డి ఆత్మహత్యల పాలుజేస్తుండు....**

**- జిల్లా బి అర్ ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్...**



పెద్దమందడి మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని రైతులు రైతు కూలీలు పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద మందడి మండలం మోజర్ల మడిగట్ల అమ్మపల్లి గట్లాఖానాపూర్ స్కూల్ తండా వెల్టూర్ గ్రామాలలో రజతోత్సవ సన్నాహక సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు రజతోత్సవ సన్నాహక సమావేశాలు జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యములో జరిగాయి. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ రజతోత్సవ సభకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని 18నెలల కాంగ్రెస్ పాలనలో హామీలు అందక వ్యవసాయం రియల్ ఎస్టేట్ కుదేలు అయిందని నష్టాలు భరించలేక రైతులు,రియల్టర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హయాములో లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని నేడు కరెంట్ కోతలతో పంటలు ఎండిపోయి రైతులు నానా హరిగోసా పడుతున్నారని ఇది రేవంత్ రెడ్డి పాలనకు పరాకాష్ట అని ఎద్దేవా చేశారు.ఆరు గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ విట్ట శశివార్ధన్ రెడ్డి లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్ సర్పంచ్ మోజెర్ల సునీత, తిరుపతయ్య నడిపి చంద్రయ్య గ్రామ కమిటి అధ్యక్షుడు సతీష్, రఘువర్ధన్ రెడ్డి గట్ల ఖానాపూర్ తాజా మాజీ సర్పంచ్ వెంకటేష్, ఉద్యమకారులు హనుమంతు, సురేష్, వెల్టూర్ చిత్తూరు కృష్ణ రెడ్డి, అన్నెల వెంకటయ్య పంబ యాదయ్య, అమ్మ పల్లి గ్రామం లో రమేశ్వర్ రెడ్డి, బందెన్న, బుచ్చన్న స్కూల్ తండా గోపాల్ నాయక్ మరియు , దండు అశోక్ మరియు వివిధ గ్రామల బి,ఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ ఎలక్ట్రానిక్స్ నూతన షాప్ ను ప్రారంభించిన బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని గాంధీ చౌక్ ఆంధ్రబ్యాక్ ఎదురుగా ఉన్న లక్ష్మీ ఎలక్ట్రానిక్స్ నూతన షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి ఈ సందర్భంగా డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందించాలని షాప్ యజమాని రజక నరసింహులు కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జపురాం వెంకటేశ్వర రెడ్డి,జిల్లాఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,బిజెపి నాయకులు ఢిల్లీ వాలా క్రిష్ణ, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ,తదితరులు ఉన్నారు.

# ఐజేయు రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం..



**వెల్దండ మేజర్ న్యూస్.** నాగర్ కర్నూల్ జిల్లా. కొల్లాపూర్ నియోజక వర్గం . సోమశిలలో నిర్వహిస్తున్న ఐజేయూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ జర్నలిస్ట్ ల సమావేశం లో పాల్గొన్న దానికి వెళ్తు. వెల్దండ మండల కేంద్ర సమీపంలో ఉన్న వి.జె .ర్ హోటల్ వద్ద తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (%అయబ%)రాష్ట్ర అధ్యక్షులు. విరహత్ అలీ. బృందానికి నాగర్ కర్నూల్ జిల్లా టి యు డబ్ల్యూ జె ఐజేయు అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి.జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ ల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి గుచ్చాలు అందించి స్వాగతం పలికారు జర్నలిస్టుల సంఘ నాయకులు. కృష్ణయ్య శ్రీధర్. శ్రీను .బాలయ్య. రవి. రాజయ్య. తంబాలు. రామకృష్ణ. శ్రీను. మల్లేష్. తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు అందుకున్న హరి నారాయణ్ బట్టడ్.....




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ గత 40సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమలను గుర్తించి అమెరికా భార్లింగ్ టన్ యూనివర్శిటి ఆదివారం న్యూడిల్లి గుల్ మొహోల్ కన్వెన్షన్ హల్ లో ఉత్తమ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు ఈ సందర్బంగా యూనివర్ సిటి రిజిస్టర్ లార మే మాట్లాడుతు గత 40సంవత్సరాలనుండి లయన్ హరినారాయణ్ బట్టడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అత్యధిక సామాజిక కార్యక్రమాలు చేస్తు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాడం అభినందనీయమని అన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** చోక్కంపేట్ గ్రామానికి చెందిన అవులమంద మాసమ్మ (85)అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

# పడకేసిన ప్రత్యేక పాలన- సమస్యల వలయంలో పల్లెలు

**- ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువు**

**- ఎడదైపోయిన స్థానికుల ఎన్నికలు ఎందుకు జరపడం లేదంటున్న ప్రజలు...**




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో పాలకవర్గాల గడువు ఎడది కింద ముగియడంతో, మండలంతో పాటు ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమించిన ప్పటికీ వారు సంతకాలకే పరిమితమైనట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల పై అధికారులు చొరవ తీసుకోకపోవడంతో సమస్యలు మాత్రం తీరడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుండి సరైన నిధులు మంజూరు కాకపోవడంతో గ్రామ సమస్యల పట్ల కార్యదర్శులు తమకు పట్టనట్టు వ్యవహారిస్తున్నట్లు కూడ పలు గ్రామాల్లో ఆరోపణలో వినిపిస్తున్నాయి పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన పడకేసింది. ఓవైపు గ్రామాల్లో ఎక్కడికక్కడే సమస్యలతో ప్రజలు ఇక్కట్లు పడుతుంటే, ప్రత్యేక అధికారులు మాత్రం పల్లెలకు చుట్టుపు చూపుగానే వస్తున్నారు. పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ కొరవడటం వంటి సమస్యలతో పంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. పాలకవర్గం గడువు ముగియడంతో, ప్రత్యేక అధికారుల పాలనలో నెట్టుకొస్తున్న పంచాయతీల్లో, ప్రత్యేక అధికారుల పాలనతో కొత్త చిక్కులు తప్పడం లేదు. అసలే ఉన్న సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామాల్లో, ఒక్కో అధికారికి మూడు నాలుగు పంచాయతీల నిర్వహణ బాధ్యతలు అప్పగించడం, వారు చుట్టపు చూపుగానే పల్లెల్లో పర్యటనలు చేస్తుండటంతో, సమస్యల చిట్టా అంతకంకతూ పేరుకుపోతోంది. ప్రధానంగా తాగునీటి సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలు వారాల తరబడి పరిష్కారం లేకపోవడం, పాడైన చేతిపంపులు నెలల తరబడి మరమ్మతులు చేయకపోవడం, పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ కొరవడటం వంటి సమస్యలతో పంచాయతీలు విలవిల్లాడుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు, విధుల భారంతో వారానికోసారి కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో, చాలావరకు పంచాయతీల్లో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు నారాయణపేట జిల్లాలో దాదాపు 250 పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. గత ఏడాది జనవరి నెలాఖరుకు గ్రామాల్లో పాలకవర్గాల గడువు ముగియడంతో, ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. పెద్ద పంచాయతీలకు మండల అధికారులు, చిన్న పంచాయతీలకు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందిని ప్రత్యేక అధికారులుగా నియమించి పాలన సాగిస్తున్నారు. గ్రామాల్లో బోర్లు పాడైపోయాయి. వాటిని బాగు చేయించే నాథుడే లేకుండా పోయారు. భూగర్భ జలాలు అడుగంటి చేతి పంపులు వట్టిపోతున్నాయి. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురుగు కాల్వల శుభ్రత వారానికోసారి కూడా సాధ్యం కాకపోవడం వల్ల, పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామాల్లో చెత్త సేకరణకు గతంలో ట్రాక్టర్లు కొనుగోలు చేశారు. నెలవారీ ఈఎంఐలు భారంగా మారాయి. ట్రాక్టర్లు మరమ్మతులు వస్తే, చేయించేందుకు వారాల తరబడి సమయం పడుతోంది. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు నీళ్లు పెట్టకపోవడంతో ఎండిపోతున్నాయి. హరిత హారంలో భాగంగా మొక్కలు నాటేందుకు గానూ నర్సరీలు పెంచుతున్నారు. ఈ నర్సరీల సంరక్షణ సక్రమంగా సాగడం లేదు. కేంద్ర ప్రభుత్వ నిధులు రెండు నెలలకోసారి మంజూరవుతున్నా సరిపోక పంచాయతీలకు ఇక్కట్లు తప్పడం లేదు. పాలకవర్గం ఉన్న సమయంలో అప్పో సప్పో తెచ్చి గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పూనుకునే వారు. బిల్లులు మంజూరైనప్పుడు తీసుకునేవారు. కానీ, ఇప్పుడు పంచాయతీల్లో నిధుల లేమితో అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రత్యేక అధికారుల పాలనలో రాజకీయ జోక్యం మితిమీరింది. గ్రామాలకు మంజూరైన పనుల్లో రాజకీయ పార్టీల నాయకుల జోక్యం పెరిగింది. ఆయా పనులకు సంబంధించి ఒత్తిళ్లు తప్పకపోవడం వల్ల అధికారులపై మిన్నకుండిపోతున్నారు.

# వీధి దీపాల స్తంభాలు ఏర్పాటు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాంసింగ్ తాండ గ్రామపంచాయతీలో వీది దీపాల లేక ప్రజలు రాత్రి సమయాలలో చాలా ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతావత్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లగా,వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం 10విద్యుత్ స్తంభాలను మంజూరు చేశారు.రాంసింగ్ సింగ్ తాండ ప్రజలు ఈ విషయంపై హర్ష వ్యక్తంచేస్తూ,ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కేతావత్ సక్రియ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ నార్య నాయక్,కేతావత్ రమేష్ నాయక్,సంజు నాయక్,వెంకట్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమాజ మార్గ నిర్దేశకులు ...

**- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్...**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు సమాజ మార్గ నిర్దేశకులని గురువులేని సమాజాన్ని ఊహించుకోలేమని వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. పదవీ విరమణ పొందిన ప్రధాన ఉపాధ్యాయున్నీ గణంగా సన్మానించారు శ్రీరంగపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో ప్రధాన ఉపాధ్యాయుడిగా పని చేసి పదవి విరమణ పొందిన విష్ణు వర్ధన్ రెడ్డి దంపతులను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గనంగ సన్మానించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైనదని విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తి కి గౌరవం తెచ్చడాని కొనియాడారు అనేక మంది విద్యార్థులను ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడ్డాడని కొనియాడారు వీరిని ఇతర ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు కార్యక్రమం లో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ చంద్రశేఖర్ శ్రీనివాస్ రావు యెసప్ జయంతరెడ్డి నంది హిల్స్ కాలనీ వాసులు పోల్గొన్నారు.

# ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని యం.బి చర్చి యందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచ మానవాళి శాంతిని కోరుకున్నాడని యేసుక్రీస్తు ప్రవచనాల వల్ల మానవాళి శాంతి, దయను, సాటి మనుషుల పై ప్రేమను కలిగి ఉండాలని యేసు సూక్తులను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్,మాజీ కౌన్సిలర్స్ మురళి , శ్రీను, మాజీ సర్పంచ్ మజీద్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, రామాంజనేయులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ఒక్కటే

### అందుకే ఎమ్మెల్సీ ఎన్నికకు దూరం

### బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ ఒక్కటే నని అందుకే హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నాయని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బి జె పి,బి ఆర్ ఎస్ ఒకటేనని, కాదు కాదు కాంగ్రెస్ ,బిజెపి ఒక్కటే నని బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పదే పదే విమర్శలు చేయడం విడ్డూరం గా ఉందని అన్నారు. హైద్రా బాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న బి ఆర్ ఎస్ ఒక్కటై మజ్లిస్ గెలుపుకుసహకరిస్తున్నాయని అన్నారు.దీంతో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీల ఫెవికాల్ బంధాన్ని నిరూపిస్తున్నదని అన్నారు.ఇదే కాకుండా ఇంత కు ముందు అనేక సందర్భా ల్లో ఆపార్టీల రంగు బట్టబ యలు అయింద న్నారు. కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు ఒక్కటే నని ఆరెండు పార్టీల ముఖ్య నాయకులు ఒకే వేదిక పెంచుకోవడమే నిదర్శనమ ని పేర్కొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కే.టీ.ఆర్ చెన్నై ఐటీసీ చోళ హోటల్లో భేటీ కావడం ప్రజలు గుర్తుం చు కోవాలని అన్నారు.వీరిద్దరితో పాటు తమిళనా డు సీఎం స్టాలిన్, కేరళ సీఎం పినారయి విజయ న్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివ కుమార్ పంజాబ్ ఆప్ నేత ఉన్నారని అన్నా రని .వీరంతా దేశం కోసం ప్రజల కోసం పని చేస్తున్న బిజెపిని అడ్డుకోవా లని పని చేస్తున్నాయని అన్నారు. ప్రజలు వాస్తవాన్ని గుర్తించి ఆయా పార్టీల కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## ఘనంగా ఏపీ సిఎం జన్మదినవేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సద్గురు అవధూత నర్సింహా స్వామి మఠంలో ఘనంగా నిర్వహించారు అంతకు ముందు స్వామి వారికి మహా అభిషేకం చంద్రబాబు పేరు పై అర్చన, ప్రత్యేకపూజలతోపాటు భక్తులకు పండ్లు పంపిణి చేశారు ఈసందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్ రాష్ట్రనాయకులు ఓంప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతు ఉమ్మడి రాష్ట్రం లో తెలుగు దేశం ప్రభుత్వహయాంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి నిరంతరం కృషి చేసి రాష్ట్ర అభివృద్ధి కి బాటలు వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅని తెలుగోడి ఘనకీర్తిని దేశ నలు దిశల చాటిన నాయకుడని అన్నారు ఈ కార్యక్రమంలో వడ్డి నారాయణ యాబన్న చౌదరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మున్సిపల్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య రఘుపాల్ ను బిజెపి పట్టణ అధ్యక్షుడు పి.వినోద్ కుమార్,మాజీ కౌన్సిలర్ రాఘవేంద్ర,నాయకులు ప్రభంజన్, సూర్యకాంత్,మధు,అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం స్థానిక చిన్న పిల్లల ఆస్పత్రిలో పెద్ద ఎత్తున్న సత్య రఘు పాల్ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,అభిమానులు,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన రాఘవేందర్ నాయక్



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** సింగమ్మాగూడ తాండ గ్రామపంచాయతిలోని సభావత్ శంకర్ నాయక్ కూతురు దివ వివాహానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాఘవేందర్ నాయక్,ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపదను పెంపొందించడానికి వృషభ రాజుల పోటీలు

**- మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండల్ రావు**

**- ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు**





**లింగాల, మేజర్ న్యూస్:** బండలాగుడు పోటీలకు గ్రామీణ రైతుల నుండి విశేష స్పందన లభించింది. లింగాలలోని శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం లింగాల హైస్కూల్ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి సేద్యపు విభాగపు ఎద్దుల పోటీలు ఆకట్టుకున్నాయి. పశువుల బల ప్రదర్శనకు గాను వివిధ ప్రాంతాల నుండి 11 జతల వృషభ రాజులు పోటీపడ్డాయి. ఈ పోటీలను చూడడానికి పెద్ద సంఖ్యలో వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చారు. మైదానంలో ఎద్దుల జతలు చేసిన విన్యాసాలు అందరినీ కనువిందు చేశాయి. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండలరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యతనిస్తూ పశు సంపదను పెంపొందించడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టే విధంగా ఈ పోటీలు జరిగాయని, రైతులకు నూతన ఉత్సాహాన్ని కలిగించాయని అన్నారు. రైతుల శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా ఇలాంటి పోటీలు మునుముందు కూడా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు. ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగిన ఈ పోటీల్లో లింగాల కు చెందిన బైకానీ మహేష్ కు చెందిన ఎద్దుల జాత 5403 ఫీట్లతో మొదటి బహుమతి 25 వేల రూపాయలను గెలుపొందాయి . తాడూరు , వెల్టూరు గ్రామాలవాసులైన దశరథం, జస్వంత్ కు చెందిన వృషభ రాజులు 5358 ఫీట్లతో రెండవ స్థానం రు. 20 వేలు, గాంధ్రావుపల్లి గ్రామానికి చెందిన పర్వతాలు కు చెందిన ఎద్దుల జతలు 5000 ఫీట్లతో మూడో స్థానం రు. 10 వేలు, లింగాలకు చెందిన పూజారి బాలస్వామి, ఖాసీంలకు చెందిన ఎద్దుల జత 4471 ఫీట్లతో నాలుగో స్థానం రు. 5వేలు, అవుసలికుంట గ్రామానికి చెందిన పుట్ట శివ కు చెందిన వృషభ రాజులు 4వేల ఫీట్లతో 5వ స్థానం రు.4 వేల రూపాయలను గెలుపొందాయి. విజేతలకు నగదు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, నిర్వాహకులు మాజీ సింగిల్ అధ్యక్షులు కొండలరావు, కురువ శ్రీశైలం, అచ్యుత రెడ్డి, జగదీష్, యాసాని వెంకటస్వామి, రాజు, ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు భాస్కర్, ఇందిరమ్మ, నందిని తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు..



**కోస్గి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత,స్వర్ణాంధ్ర సృష్టికర్త,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కోస్గి పట్టణములోని శివాజీ చౌరస్తాలో స్థానిక టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు విజన్ 2020 నినాదం తో ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళాడని అన్నారు.పరిపాలనను ప్రజలకు మరింత చేరువచేసిన నాయకుడని అన్నారు.చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధికి స్ఫూర్తి పొందిన తెలుగు రాష్ట్రాల ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉన్నారని తెలిపారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు టీడీపీ ఎప్పుడు అండగా ఉంటుందని ,అందుకు చంద్రబాబు పరిపాలనే నిదర్శనమని అన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణలో టీడీపీ క్రియాశీల పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సామల వెంకట్ ప్రసాద్,డీకే రాములు,కుమ్మరి అంజిలయ్య,అమృత రెడ్డి,తలారి శేఖర్,వెంకట్,మల్లేష్,మద్దూర్ రవి,సాయప్ప,బస్వరాజ్ తదితరులున్నారు.

# మానవత్వంచాటుకున్న కాకర్ల భీమయ్య

**- సురేష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు.**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రానికి చెందిన కాకర్ల సురేష్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా నిరుపేదలకు సహాయ సహకారాలు విస్తృతం చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. సొసైటీ నిర్వాహకులు కాకర్ల భీమయ్య ఆదివారం నారాయణపేట పట్టణంలోని పాత బస్టాండ్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో వికలాంగునికి బట్టలు నిత్యవసర సరుకులను అందించారు. గత కొంతకాలంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రతినిత్యం పట్టణాలకు వస్తుండడంతో వేసవికాలం ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రని ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు. రెండో వార్డ్ లోని నిరుపేద కుటుంబాలకు చెందిన పెళ్లి కూతుళ్లకు తాళిబొట్లను అందిస్తూ పెళ్లి తంతుల్లో తన వంతు సహకారం చేస్తూ ఆడబిడ్డల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు.మూడవ వార్డులో కాకర్ల సురేష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ యువకుల ను క్రీడల్లో రాణించేందుకు కూడా కాకర్ల సురేష్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ప్రతి సంవత్సరం క్రికెట్ పోటీలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఆదివారం వికలాంగుడైన నిరుపేద కుటుంబానికి చెందిన బట్టలను నిత్యవసర సరుకులను అందించారు దీంతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో పట్టణంలోని ప్రముఖులు కాకర్ల భీమయ్యను అభినందిస్తున్నారు. సేవ చేయడంలో కాకర్ల భీమయ్య సేవలు వెలకట్టలేని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

# మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి.

**- మహిళా సంఘాల నిరసన**




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణలోమే 7 నుంచి మే 30 వరకు జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలనీ నిరసిస్తూ ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి , ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను వ్యతిరేకిస్తూ పిఓడబ్ల్యు - ఐద్వా - పివైఎల్ - డివైఎఫ్ఐ - పిడిఎస్ యు - ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి మున్సిపల్ పార్క్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి పార్కు ముందు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ , పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎన్.సాయికుమార్ , ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి ,పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య , జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి , ఐద్వా జిల్లా కార్యదర్శి సమ్రిన్ బేగం , జిల్లా నాయకులు దస్తమ్మ ,చంద్రకళ ,పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు మంజుల సునీత , సరళ ,టియుసిఐ జిల్లా కార్యదర్శి నరసింహ ,పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ ,సంధ్య , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ , పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , జిల్లా నాయకులు నందిని రాజు, గణేష్ , కృష్ణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలి

## - అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా చంద్రకిరణ్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఆదివారం పాలమూరు యూనివర్సిటీలో యూనివర్సిటీ పీజీ కాలేజీ యందు సెమినార్ హాల్లో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు 4వ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు అతిథిగా అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా.చంద్రకిరణ్ హాజరై,మాట్లాడుతూ ,కెమిస్ట్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, రీసెర్చ్ ను కెరీర్ గా ఎంచుకోవాలని, అందరికంటే భిన్నంగా ఆలోచించి, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని, గొప్ప శాస్త్రవేత్తలుగా సమాజానికి సేవ చెయ్యాలని,నీ బలమే నీకు ఆయుధమని అన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ రవికుమార్, రామ్మోహన్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి , డా సిద్దరామ గౌడ్, డా రామరాజు, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డా రవికాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చింతపండు క్వింటాకు రూ.12వేలు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డులో చింతపండు ధర క్వింటాకు రూ.12వేలు దాటింది ఆదివారం మార్కెట్ యార్డుకు 43క్వింటాళ్లు వచ్చినట్లు,క్వింటాకు గరిష్టంగా రూ.12,690ధర లబించినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.4,501ధర లభించింది.వడ్లు(ఆర్ఎన్ఆర్)క్వింటాకు గరిష్టంగా రూ.2,233ధర లబించినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,916ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

# పిడుగు పడి 25 గొర్రెలు మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో వర్షం ఈదురుగాళ్లకు పిడుగు పడి 25 గొర్రెలు మృతిచెందగా మహిళలకు స్వల్ప గాయమైందని బాధితులు తెలిపారు ఆదివారం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన మాండ్ల విశ్వనాథం చాకలి పల్లి గ్రామం బోయ రాములు సర్వసతమ్మ గొర్రెలు మేపుచుండగా సాయంత్రం గ్రామ శివారులో ఉరుములు మెరుపులు వచ్చి పిడుగు పడడంతో లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన మాండ్ల విశ్వనాథం 22 గొర్రెలు చాకలి పల్లి రాములు మూడు గొర్రెలు మృతి చెందాయి అక్కడే ఉన్న సరస్వతమ్మకు చెయ్యికి స్వల్ప గాయమైనట్లు తెలిపారు.

# గిరిజనులను అవమానించడం తగదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రోటోకాల్ పాటించకుండా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని జిల్లా స్థాయి డిసిఎంఎస్ వైస్ చైర్మన్ హర్య నాయక్ ను పిలవకుండా ప్రారంభించారు అంటే గిరిజనులపై చిన్న చూపు అవమానించినట్లనని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తిరుపతి నాయకులు అన్నారు మండల పరిధిలో బుద్ధారం తదితర గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన హర్య నాయక్ సమాచారం ఇవ్వకపోవడం తగదని తెలిపారు.

# వదువరులను ఆశీర్వదించిన లక్ష్మారెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** షా గార్డెన్స్ లో ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మొగిలి ఆనంద్ వివాహా వేడుకలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, బిఆర్ఎన్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఆశీర్వదించారు.

# భూ భారతి కార్యక్రమం సందర్భంగా

## సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లాలో ఈ నెల 29 వరకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున ఈనెల 21వ తేదీ (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగింని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం కలెక్టర్ కార్యాలయం వచ్చి ఇబ్బంది పడకూడదని తెలియజేశారు.

# ఈస్టర్ డే "ఏసు క్రీస్తు పునరుత్థాన పండుగ" వేడుకలో పాల్గొన్న

## - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ




**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం జమ్మిచేడు నందు ఎంబి చర్చి మరియు గద్వాల పట్టణంలోని అంబేద్కర్ నగర్ యం.బి.మిస్పా చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘా పెద్దలు సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత మాట్లాడుతూ యేసుక్రీస్తు పునరుత్థానం జరుపుకుంటాము. ఈ పండుగ కొత్త ఆశ మరియు కొత్త ఆరంభాల స్ఫూర్తిని ప్రేరేపిస్తుందని. యేసుక్రీస్తు బోధనలు ప్రేమ మరియు త్యాగం యొక్క మార్గాన్ని అనుసరించడానికి మానవత్వాన్ని ప్రేరేపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ శారద సురేష్, కో ఆప్షన్ సభ్యురాలు మరియమ్మ తిమోతి, జమ్మిచేడు ఆనంద్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, అల్వాల రాజశేఖర్ రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, జాంపల్లి కపత్రాల వెంకట్రాములు,ఆనంద్ రాజ్, లక్ష్మణ ఆయా సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఈస్టర్ పండుగ ను మీ అందరితో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉంది

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఈస్టర్ పండుగ ను మీ అందరితో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం కల్వరీ కొండ పైన జరిగిన ఈస్టర్ సూర్యోదయ ఆరాధనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భగవంతుని తత్వాన్ని మనం అర్థం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన పెద్దలు చెప్పిన సువార్త లోని విషయాలు మనసుకు హత్తుకున్నాయన్నారు. ప్రేమించు, క్షమించు, క్రిస్టియన్ ను అనుసరించు అనే మూడు ప్రధాన సూత్రాల తోటి ఈ రోజు కోట్లాది మంది ప్రజలు జరుపుకునే పర్వదినం ఈస్టర్ పండుగ అని ఆయన చెప్పారు. క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు. కల్వరీ కొండ ను దశల వారీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 10.72 లక్షల జనరల్ ఫండ్ ద్వారా నిర్మించిన సిసి రోడ్ ను మరియు వాటర్ ట్యాంక్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు సిజె బెనహార్, చిన్న రాజు, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శామ్యూల్ దాసరి, జాజిమొగ్గ నరసింహులు, ఫాస్టర్ మరియు చైర్మన్ వరప్రసాద్, జాకబ్, ఎమ్మాన్యుల్ రాజు, స్టీఫెన్, టైటస్ రాజేంద్ర, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి




**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక నాయకులు రాజకీయంగా పదవులు పొందుతున్నామంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం అని అంతటి మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అన్నారు.అనంతరం మాజీ మండల విద్యాధికారి లక్ష్మి నారాయణ తెలుగులో ప్రచురించిన భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఎమ్మెల్యే కి అందించారు.ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు వడ్డేమాన్ బాల పీరు కు ఘన సన్మానం




**పాలమూరు మేజర్ న్యూస్:** ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న సందర్భంగా మహబూబ్ నగర్ రూరల్ మండలం రామచంద్రపురం ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ వడ్డేమాన్ బాలపీరును పలువురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా నాయకులు పూలమాలలు, పుష్ప గుచ్చాలు,శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నేషనల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన వడ్డేమాన్ బాల పీరు ఉద్యోగ విరమణ సన్మానం మహోత్సవం లో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ మెంబర్ చారగొండ వెంకటేష్ తో పాటు బహుజన టీచర్స్ ఫెడరేషన్ నాయకులు,పలు ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. గొప్ప వ్యక్తిత్వం కలిగిన ఉపాధ్యాయులుగా విద్యారంగంలో, ఉపాధ్యాయ రంగ సమస్యలు, సామాజిక సమస్యల పరిష్కారంలో వడ్డేమాన్ బాల పీరు అందించిన సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవలు అందించాలని, విశ్రాంత జీవనాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, బిటిఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పట్నం చెన్నయ్య, కాడం బాలశంకర్, రమేష్,గంగరాజు, కల్వ దర్శి చైతన్య,నాయకులు బాల్ శంకర్ విజయ్ కావలి కృష్ణయ్య, సందీప్, వడ్డేమాన్ బాలపీరు కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# పెద్దమందడి కేజీబీవీలో తప్పిన పెను ప్రమాదం...

**- చెత్త ను తొలగిస్తూ సెప్టిక్ ట్యాంక్ లో పడిపోయిన అటెండర్ ...**

**- లేబర్ తో చేయించాల్సిన పనులను సైతం పాఠశాల సిబ్బందితో చేయిస్తున్న కేజీబీవీ ఎస్ఓ..**

**- ఎస్ ఓ పనితీరుపై సర్వత్ర విమర్శలు...**








**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి కస్తూర్బా పాఠశాలలో పెను ప్రమాదం తప్పింది. పాఠశాల ఆవరణలో లేబర్ తో చేయించాల్సిన పనులను కూడా పాఠశాల సిబ్బందితో చేయించడం వల్ల తరచుగా పాఠశాలలో సమస్యలు తెలుగులోకి వస్తున్నాయి... ఆదివారం సాయంత్రం పాఠశాల లోని సెప్టిక్ ట్యాంక్ చుట్టూ ఉన్న చెత్తను తొలగించే క్రమంలో అటెండర్ లక్ష్మి సెప్టిక్ ట్యాంకులో పడిపోయింది. సెప్టిక్ ట్యాంకు పైభాగంలో పై కప్పు పాడై నెలలు గడుస్తున్నా ఎలాంటి మరమ్మతు చేయించకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది.. అటెండర్ లక్ష్మి సెప్టిక్ ట్యాంక్ లో పడిపోయిన వెంటనే పాఠశాల సిబ్బంది వెంటనే అప్రమత్తమై తాడు బయటికి లాగడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయ్యింది. శరీరం లోని కడుగు నడుము భాగాలకు బాగానే దెబ్బలు తగిలినట్లు గ్రామస్తులు తెలిపారు.. సానిటేషన్ కు సంబంధించి లేబర్ తో పనిచేయకుండా పాఠశాల సిబ్బందితో చేయించి నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.. ఇటీవలే గుండెపోటుతో లక్ష్మి భర్త కృష్ణయ్య ఆకస్మాత్తుగా మృతి చెందాడు.. ప్రమాదం నుండి బయటపడిన అటెండర్ లక్ష్మి కన్నీరు మున్నీరుగా విలపించడం పై గ్రామస్తులు ఎస్ ఓ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. పాఠశాల కు సంబంధించిన నిధులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామ నాయకులు డిసిడిఓ ను కోరారు...పాఠశాలను సందర్శించి సంఘటనకు గల వివరాలు సేకరిస్తాం.. జి సి డి ఓ శుభ లక్ష్మి.. పెద్దమందడి కేజీబీవీలో చోటు చేసుకున్న సంఘటనపై జి సి డి ఓ సుబ లక్ష్మి మాట్లాడుతూ సోమవారం పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు అందజేస్తామని తెలిపారు.

# ఈదురుగాళ్లకు నేలకొరిగిన చెట్లు తొలగించిన పోలీసులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి ఈదురుగాళ్లకు ఆర్ అండ్ బి రోడ్ల పైన చెట్లు పడిపోవడంతో ఎస్సై నరేష్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి సిబ్బందితో వాటిని తొలగించారు మండల పరిధిలోని బుద్ధారం ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు పైన చెట్లు నేలకు రోడ్డుపై అడ్డంగా పడిపోవడంతో రాకపోగాలకు ఇబ్బందులు కావడంతో సంఘటన స్థలానికి ఎస్ఐ నరేష్ కుమార్ సిబ్బందితో వెళ్లి జెసిబి తో తొలగించారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్ధారం ధర్మయ్య తాండ దగ్గర పడిపోవడంతో వాటిని తొలగించారు.

# మరణాన్ని జయించి తిరిగి సజీవుడై డైన ఏసు క్రీస్తు

**- పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు మరణం పొందాడు**

**- మూడవరోజు పునరుత్థానుడై తిరిగి యేసు లేచాడు**

**- నా విమోచకుడు సజీవుడు**

**- ఘనంగా ఈస్టర్ వేడుకలు**







**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు మరణము పొంది మూడో రోజున ఏసుక్రీస్తు తిరిగి లేచాడని దైవారాధన టీవీ ప్రసంగికులు నంద్యాల పాస్టర్ ఇమ్మానుయేలు అన్నారు ఆదివారం పునరుత్థానము పొందిన ఈస్టర్ పండుగ వేడుకలను చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ఎంబీ సీయోను చర్చిలో సంఘ సెక్రటరీ జి యోన అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు తెల్లవారుజామున చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ఏసుక్రీస్తు మృత్యుంజయుడు లేచినందుకు పూరవీధులలో క్రైస్తవ గీతాలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఊక చెట్టు వాగులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో దైవజనుడు ఇమ్మానియేల్ పాస్టర్ పునరుత్థానము గురించి సందేశం వివరించారు అనంతరం మండల కేంద్రంలోని ఎంబి సీయోన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈస్టర్ పండుగ సందర్భంగా సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇమ్మానుయేల్ పాస్టర్ పాల్గొని క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు ఆయన అని తెలిపారు క్రీస్తు బోధించిన ప్రేమ కరుణ దయ కలిగి తోటి వారిపట్ల ప్రేమగా జీవించాలన్నారు పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు మరణం పొందాడని ఆయన మూడవ రోజున పునరుత్థాడనుడై యేసు క్రీస్తు తిరిగి లేచాడన్నారు పునరుత్థానము పొందిన ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు మానవ చరిత్రలో ఈ ఆదివారం ఎన్నటికీ మరపురానిది ఎందుకంటే మన ప్రభువైన ఏసుక్రీస్తు ప్రభువు వారు మన రూపంలో అన్ని కుట్రలను దుర్మార్గులను దౌర్జన్యాలను పటాపంచలు చేస్తూ సమాధిని మరణాన్ని గెలిచి సజీవుడుగా కొత్త శకనానికి నాంది పలికిన పునరుత్థాన వేడుక చరిత్ర మరువని శుభదినం దీనులు పాపులు నిరాశ్ర యులకు నవోదయ నిచ్చిన శుభదినము పునర్థానము అని తెలిపారు అనంతరము సంఘం ఆధ్వర్యంలో దైవజనులు ఇమ్మానుయేల్ పాస్టర్ కు శాలువా పూలమాలతో ఘనంగా సంఘస్తులు సన్మానించారు ఈస్టర్ పండుగ వేడుకలను మండల కేంద్రంతోపాటు మండలంలోని ఉంద్యాల పర్థిపూర్ నెల్లికొండి వడ్డేమాన్ ఏదులాపూర్ మద్దూర్ కురుమూర్తి ముచ్చింతల లక్ష్మీదేవి పూర్ గ్రామాలలో నీ చర్చిలలో పాస్టర్లు పునరుత్థానము గురించి సందేశమును క్రైస్తవులకు వివరించారు. ఈస్టర్ పండగ సందర్భంగా పురవీధుల గుండా ర్యాలీకి స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాస్టర్ రెవరెండ్ గిద్యోన్ పాస్టరమ్మ జమీమా చైర్మన్ జి మోష సంఘస్తులు సి సుదర్శన్ జి పిలోగు ఎస్ శేఖర్ ప్రతాప్ మాలగర్ సి యాకోబు ఎల్ ఎం రాజు సి మోష ఎండి బాబు ఎస్ పురుషోత్తం ఎంబీసీ యూత్ ఆయా గ్రామాల సంఘ పాస్టర్లు చైర్మన్లు సంఘస్తులు పాల్గొన్నారు

# గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు జనసైనికులు నడుం బిగించాలి

**- అంబేద్కర్ ఆశయాలతో జనసేన పార్టీ ముందుకు కొనసాగుతుంది**

**- మక్తల్ నియోజకవర్గ జన సేన నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్,**

**- జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షులు సాంబశివుడు**



**కృష్ణ మేజర్ న్యూస్ :** గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు జనసైనికులు నడుం బిగించాలని మక్తల్ నియోజకవర్గ జన సేన నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ ,ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షులు సాంబశివుడు అన్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ అధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లా యూత్ అధ్యక్షులు భైరపోగు సాంబశివుడు, సీనియర్ నాయకులు ముకుంద నాయుడు, ఉమ్మడి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పి. ఆర్ రఘు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగ్ కోఆర్డినేటర్ శరత్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారై వారు మాట్లాడారు జనసేన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకు జనసేన పార్టీని స్థాపించారన్నారు. కావున ప్రతి ఒక్క జనసేన పార్టీ కార్యకర్త పార్టీ ఆశయాలను గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వారిని కోరారు. ఈ నియోజకవర్గ ప్రాంతంలో ప్రతి ఒక్క గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నేటి జనసైనికులు ఆయా గ్రామాల సమస్యలపై, ప్రభుత్వంపై పోరాటం చేసి ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఈ మఖ్తల్ నియోజకవర్గ ప్రాంతంలో వివిధ పార్టీల నాయకులు యువకులను రాజకీయంలో తమ ఎదుగుదలకు స్వార్థంగా బానిసలుగా ఉపయోగించుకొని యువతను రాజకీయంగా ఎదగనివ్వడంలేదన్ని మండిపడ్డారు. కానీ జనసేన పార్టీ అధినేత అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై ఎవరైతే పోరాటం చేసి ప్రజలకు అండగా నిలిచే యువకులకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చేందుకే జనసేన పార్టీ ముఖ్య ఉద్దేశం అన్నారు. జనసేన పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ గుర్తిస్తూ పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి జనసేన నాయకులు నడుం బిగించి పార్టీ ఆశయాలను గ్రామస్థాయిలో తీసుకువెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏదైనా ఒక ప్రాంతంలో విజయం సాధించేందుకు పాటుపడాలని జనసేనుకులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ అధ్యక్షులు భైరపోగు సాంబశివుడు, సీనియర్ నాయకులు ముకుంద నాయుడు, ఉమ్మడి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పి. ఆర్ రఘు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగ్ కోఆర్డినేటర్ శరత్ గౌడ్, నియోజకవర్గ నాయకులు ఎండి సోపి,శ్యాంసుందర్, రామన్ గౌడ్, బల్ రెడ్డి, డాక్టర్ మోహన్ బాబు, ఆది కేశవులు, చిట్యాల శ్రీను, భీమేష్,గౌడి రవీందర్ రెడ్డి, టేకులపల్లి భీమేష్, మరియు వివిధ గ్రామాలకు చెందిన జన సైనికులు పాల్గొన్నారు.

# పార్టీలు వద్దు పాఠశాల ముద్దు!

## పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యమవుతున్న లక్ష్మాపూర్ పూర్వ విద్యార్థులు


విద్యార్థులతో పూర్వ విద్యార్థి మధు కృష్ణ

**షామీర్ పేట,మేజర్ న్యూస్, (ఏప్రిల్,20):** పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంటే పార్టీలు, జల్సాలకి మాత్రమే కాదు... చదివిన పాఠశాలకు ఋణం తీర్చే నూతన దిశగా మలుపు తిరిగింది మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతల పల్లి మండలం లక్ష్మా పూర్. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. పాఠశాలలోనే చదివిన యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ ఆధ్వర్యంలో ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమం రూపుదిద్దుకుంది. "ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య హక్కు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిన మనమంతా ఇప్పుడు ఆ పాఠశాల అభివృద్ధికి తగినంత చేస్తే, అది నిజమైన ఋణస్వీకారం అవుతుంది" అంటున్నారు మధుకృష్ణ.పాఠశాల అభ్యున్నతికి ముందుగా కంప్యూటర్, ప్రింటర్ విరాళంగా అందించిన మధుకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థుల అవసరాలను గుర్తించారు. డిజిటల్ నైపుణ్యాల కోసం విద్యార్థులకు టెక్నాలజీ పరిచయం చేసే ఈ పథకాన్ని ప్రారంభించారు.ఇతర పూర్వ విద్యార్థులు కూడా తనను ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధిలో పాల్గొన్నారు.వంటగదికి షెడ్ నిర్మాణానికి నారా శ్రీనివాస్ ఆఫీస్ ఫర్నిచర్ కోసం పెద్ది సత్యం క్లాస్ రూమ్ డైరీస్ అందించిన సింగం పవన్ కుమార్ పత్రిక ప్రచురణకు పారుపల్లి నాగరాజు ఇంటర్నెట్ వృద్ధికి ముకుందా రెడ్డి ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వప్న రెడ్డి, ఉపాధ్యాయులు అనిత, వినోద్, గంగిశెట్టి శ్రీనివాస్, యెర్ర కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులన్నీ పూర్తైన తర్వాత, పాఠశాల ఆవరణలోనే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నారు.

## ఘనంగా ఏపీ సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు...


కేక్ కట్ చేసి చేసి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రయ్య.

**పరిగి. మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 20).** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా పరిగిలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు టిటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి, పరిగి మండల మాజీ జడ్పీటీసీ చంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పై. చంద్రయ్య మాట్లాడుతూ.... 75 వ పుట్టినరోజు జరుపుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు హృదపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాలకే కాదు దేశానికే గర్వకారణమన్నారు. చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని ముందు చూపుతో ఆలోచించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. హైదరాబాద్ అంటే ఒకప్పుడు చార్మినార్ అని చెప్పుకునేవారని నేడు మాత్రం హైటెక్ సిటీ కోసం మాట్లాడుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని అన్నారు., హైదరాబాద్ ఐటి సిటీగా ఎంతో ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్, పరిగి మండల నాయకులు చిన్నయ్య, నర్సిరెడ్డి, బాల్ రాజ్, సాయి రాకేష్, దోమ మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### - మాజీ మంత్రి తన్నీర్ హరీష్ రావు

**ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20) :**


హరీష్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాచవాని సింగారం మాజీ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలలోకి తీసుకవెళ్ళి పార్టీ అభ్యునతికి కృషి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీర్ హరీష్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కాచవాని సింగారం మాజీ సర్పంచ్ కొంత వెంకట్ రెడ్డి ఆదివారం తన అనుచరులతో కలసి బీజేపి పార్టీని వీడి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘట్ కేసర్ ఔటర్ టోల్ గేట్ వద్ద హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ ఎంపిటీసి మంకం రవి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం

### టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 20**

అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిది అని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఆదివారం మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ తో కలిసి లబ్ధిదారులైన అంకిరెడ్డి నర్సింహ్మారెడ్డికి రూ.60,000/- విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరవేస్తుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శివ యాదవ్ ,చింతల శ్రీనివాస్ రెడ్డి ,హరిపాల్ రెడ్డి గారు,మల్లారెడ్డి ,గాంధీ,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)**


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాఠశాలలో ఆదివారం ఒక్కటై కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో స్నేహితుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపారు. పోటా పోటీగా ఫొటోలు, సెల్ఫీలు తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అనంతరం విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు రాజు నాయక్, భాస్కర్, రాములు, కొర్ర రాజు, శ్రీను, బాల్ రామ్, జంగయ్య, శీను, లాలూ నాయక్, చందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి....

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20):**

గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ రంకుల మసీదు నుంచి దుద్యాల మండలం సమీకృత భవన సముదాయం వరకు 3.6 కిలోమీటర్ల మేర రూ.4 కోట్ల 98 లక్షలతో బీటీ రోడ్డు పనులను పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, మల్లేశం, భీములు, దాము, ఆంజనేయులు, ఖాజా, ముజీబ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## అర్బన్ పార్క్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి...

### పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్......


జాఫర్ పల్లి అర్బన్ పార్క్ లో మార్నింగ్ వాక్ చేస్తున్న పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

**పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20).ఎ** అర్బన్ పార్క్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి అన్నారు. పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామంలో రూ.4 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన అర్బన్ పార్క్ లో పరిగి వాకర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరూ అర్బన్ పార్క్ ను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రోజు ఉదయం ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఇది శారీరక, మానసిక ఆరోగ్యాలను మెరుగుపరుస్తుందని రోగాలను నివారిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూభారతి చట్టంపై మేడ్చల్ లో అవగాహన సదస్సు

### మంత్రి పొంగులేటి, కలెక్టర్ గౌతం హాజరు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్, 20):** భూభారతి చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు మేడ్చల్ జిల్లాలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. సోమవారం (ఏప్రిల్ 21) సాయంత్రం 5 గంటలకు మేడ్చల్ టౌన్‌లోని అధ్వెల్లి " జీఎన్ఆర్ కన్వెన్షన్ " హాల్ వేదికగా ఈ సదస్సు జరగనుంది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ %డ% సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా భూభారతి చట్టం ద్వారా భూముల రికార్డుల నిర్వహణలో పారదర్శకత, వేగవంతమైన సేవలందించడం, భూస్వామ్య హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై అధికారులు ప్రజలకు వివరించనున్నారు.మేడ్చల్ ఉమ్మడి మండలానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని రెవెన్యూ అధికారులు కోరారు.

## ఆలయ నిర్మాణానికి1. లక్ష రూపాయల విరాళం అందించిన.. మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ మనీలా సంజీవ్ యాదవ్..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రం సమీపంలోని కురుమ కులదైవమైన బీరప్ప గుడి ఆలయ నిర్మాణానికి ఆదివారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ లు. 1.లక్ష రూపాయలు అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో. చిందం కృష్ణయ్య కురుమ. తంబాలు కురుమ. నమ్ము చిన్న వెంకటయ్య. కురుమ. జంగయ్య కురుమ. రాములు కురుమ. కుమార్ కురుమ. జంగయ్య కురుమ. కుమార్ కురుమ. జంగయ్య కురుమ. తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి మరొకరికి గాయాలు




**వంగూరు మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి బైక్ టైర్ పేలి మంటలు వ్యాపించి మృతి చెందడంతో పాటు మరొక వ్యక్తి కి గాయాలైన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం హైదరాబాద్ మెహదీపట్నం హుమాయున్ నగర్ కు చెందిన జువేదు ఇమ్రాన్ ఇద్దరు వ్యక్తులు బైక్ పై శ్రీశైలం వెళ్తుండగా ప్రమాదవశాత్తు వంగూరు గేటు కాటన్ మిల్లు సమీపంలో ప్రమాదవశాత్తు టైరు పేలడంతో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో జువేదు(27)తీవ్ర గాయాలు కావడంతోమృతి చెందాడు. మరొక వ్యక్తి ఇమ్రాన్ కు సైతం తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

## క్రీడాకారులకు టీ షర్టు వితరణ చేసిన సామాజిక కార్యకర్త డాక్టర్ శంకర్ బాబు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దారారం గ్రామంలో 55 మంది క్రికెట్ క్రీడాకారులకు సామాజిక కార్యకర్త రాజమన్నమ్మ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నూకల శంకర్ బాబు టీ షర్టులను వితరణ చేశారు. ఆదివారం స్థానిక యువకుల ఆధ్వర్యంలో డి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి పూనుకున్నారు.కాగా ఆదివారం ప్రారంభమైన డిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్లో సుమారు 20 వేల రూపాయలతో 55 టీ షర్టులను అందించిన శంకర్ బాబును నిర్వాహకులు సన్మానించారు. గ్రామీణ క్రీడాకారులకు చేయూతనందిస్తూ అండగా నిలిచిన సామాజిక సేవా కార్యకర్త శంకర్ బాబు సేవలు ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. అనంతరం క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. క్రికెట్ పోటీలు హోరా హోరీగా సగాయి.

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం




**లింగాల, మేజర్ న్యూస్:** మారుమూలగిరిజన ప్రజలకు మెరుగైన విశేష సేవలు అందించాలన్న సంకల్పంతో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి 2005 ఏగూర్ హాస్పిటల్ జడ్చర్ల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఆదర్శనీయమని నాగర్ కర్నూలు జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి -2005 ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జడ్చర్ల ఏగూర్ హాస్పటల్ సారథ్యంలో నిర్వహించారు.ఈ శిబిరంలో పరిసర ప్రాంత ప్రజలకు అనేక రకాల పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 300 మండల కేంద్ర పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం గొప్ప విషయం అని ఇలాంటి శిబిరాన్ని పేద ప్రజల ఆరోగ్య రీత్యా ఆలోచించి ఏర్పాటు చేయడం అభినందనీయమని వారన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం ఎవరైనా మంచి ఆరోగ్యానికి మించిన సంపద లేదు అని వారన్నారు. అనంతరం ఈ శిబిరాన్ని నిర్వహించిన రక్షణ సమితి సభ్యులను డాక్టర్లను శాలువాలతో సత్కరించి మెమొంటోళ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎం డి అజీమ్, కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి జి ఆనంద్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, శ్రీకాంత్ గుప్తా, డాక్టర్ బాలు, డాక్టర్ జిలాని ,డాక్టర్ హిదిరిస్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ పోస్టర్స్ విడుదల చేసిన బి ఆర్ ఎస్ నాయకులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి చెన్నూరు బుద్దారం పులికపాడు తదితర గ్రామాల్లో పర్యటించిఈనెల 27న జిల్లా వరంగల్లో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని బి ఆర్ఎస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ పోస్టర్లను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ గా కెసిఆర్ మారిస్తే ఆ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ ప్రజలను ఆగం ఆగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ఆరోపించారు రైతులకు నీళ్లు లేక పంటలు ఎండి 432 మంది ఆత్మహత్య చేసుకున్నారని రియల్ ఎస్టేట్ కూదెలు అయిందని పెట్టిన పెట్టుబడులు రాక ప్లాట్లు అమ్ముడు పోగా ఆర్థికంగా చిదిగిపోయి ఆత్మహత్య చేసుకుంటానని తెలిపారు గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలను అమలు ఏమైందని అడగాలని అన్నారు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయాలని చేతకాకపోతే ప్రజల క్షమాపణ చెప్పి తప్పుకోవాలని డిమాండ్ చేశారు కెసిఆర్ తలపెట్టిన రజకోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీకి సవాలు విసరాలని పిలుపునిచ్చారు గ్రామాల్లో పోస్టర్స్ విడుదల చేసి ప్రజలను సమాయత్తం చేశారు ఈ కార్యక్రమంలో కురుమూర్తి యాదవ్ నందిమల్ల అశోక్ తిరుపతయ్యయాదవ్ మండల అధ్యక్షుడు బాలరాజు చంద్రశేఖర్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసినఅగ్నిమాపక శాఖ వారోత్సవాలు

### - అగ్ని ప్రమాదాలు వాటి నివారణ పై వ్యాసరచన పోటీలు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** అగ్నిమాపకేంద్రం నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. అగ్నిమాపక శాఖ వారోత్సవాలు ముగింపు సందర్భంగా వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా ఈ వారం రోజులు నిర్వహించినటువంటి కార్యక్రమాల గురించి ప్రెస్ మీట్ ద్వారా ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాకు వివరించారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రాధికారి ఐ కృష్ణమూర్తి లీడింగ్ ఫైర్ మెన్స్ ఎండి వహీదుద్దీన్, పి.రంగస్వామి మరియు కార్యాలయ సిబ్బంది ఎండి ఖదీర్, ఎం శంకర్, పి మల్లేష్,పి వెంకటేశ్వరరావు ఎండి కైఫ్, ఆర్ సాయిబాబు,ఎం అమరేందర్ ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల మండలంలో ఉరుము మెరుపులతో వనగండ్లతో భారీ వర్షం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో దాదాపు ఒక గంట పాటు ఉరుము మెరుపులతో భారీ వర్షం కురిసింది. నోటికాడికి వచ్చిన పంటలు వరి, మొక్కజొన్న, మామిడి పంటలు నష్టానికి గురి అయినాయి. వనగండ్లు పడడం వల్ల ఓరి గింజలు పెద్ద మొత్తంలో రాలినాయి. మొక్కజొన్న గింజలు కల్లాలలో ఆరాబెట్టడంతో వర్షానికి కొట్టుకోకపోవడం జరిగింది. మరియు మామిడి కాయలు పెద్ద మొత్తంలో రాలినాయి పంటలు పెద్ద మొత్తంలో నష్టపోవడం వల్ల ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757